298) కర్ణాటక దేవగాంధారి/ శుభపంతు వరాళి

ప॥ మాయామోహము మానదిది। శ్రీయచ్యుత నీ చిత్తమే కలది ॥

చ॥ యెంత వెలుగునకు నంతే చీకటి। యెంత సంపదకు నంతాపద।
అంతటా నౌషధ మపథ్యమును సరి। వింతే మిగిలెను వేసటే కలది ॥

చ॥ చేసిన కూలికి జీతమునకు సరి। పూసిన కర్మభోగము సరి।
వాసుల జన్మము వడి మరణము సరి। ఆసల మిగిలిన దలపే కలది ॥

చ॥ మొలచిన దేహము ముదియుటకును సరి। తలచిన దైవము తనలోను।
యిలలో శ్రీవేంకటేశ నీ కరుణ। గలిగిన మాకెల్ల ఘనతే కలది ॥